# దుర్ముఖి తొలిఘడియలు

కె. రామలక్ష్మి

కథానిక

సంవత్సరాదికి ఐదురోజులు ముందు నాడు పనిమీద వూరికి వెళ్ళిన కృష్ణమూర్తి తిరిగి వచ్చాడు. ఆ పరిసరాలకి నాజూకైన మనిషిగా చలామణీ అవుతున్న పార్వతి వీధిగుమ్మంలోకి ఎదురొచ్చింది కృష్ణమూర్తిని ఆహ్వానించడానికి. ఆమె కట్టిన 'చూడ చక్కని' చీర శుద్ధ భర్తకంటే ఏ తక్కువ మగవాళ్ళయినా యిట్టే ముగ్ధుణ్ణి చేసేదే. కాని చేస్తూన్న పనిలో దినదినాభివృద్ధి కాంచుతూ వయస్సు పెంచుకుంటూన్న కృష్ణమూర్తి ఆ 'చూడచక్కని' చీరని సహితం 'మామూలు'గానే చూసేసి, 'ఏం పారూ, ఖులాసా!' అంటూ ఆమె చేతిని తనచేత తీసుకొని మెట్లెక్కి లోపలికి వచ్చేశాడు. అయినా ఆ చీర అతనికి బాగా నచ్చింది. అందరికీ తెలియని కొన్ని రహస్యచిహ్నాలవల్ల పార్వతికి తెలిసింది: ఆ చీర అతనికి నచ్చింది; అందుకే అనుకుంది:'వూరికి వెళ్ళేనాటికంటె సాధువుగానే వచ్చాడు యింటికి. తప్పక తన కోరిక నెరవేరించుకోవచ్చు' అని.

మంచి పరిస్థితులలో వుండి, ముగ్ధుణ్ణి చేసో, కోపం తెప్పించో తనకోరికలు నెరవేర్చుకొనే భార్య వుండి, వారంరోజులాయి వూరు విడిచి పోయి, సంవత్సరాదికి ఐదు రోజులు ముందు యింటికి వచ్చిన భర్తయుండి దేనికైనా ఎదురు చూడ్డం అత్యాశ కాదు. అలా ఎదురు చూసేలా చేయని భర్త ప్రియభర్తా కాదు! అవసరం అనుకుంటే కట్టుదిట్టం చెయ్యగలిగినా, కృష్ణమూర్తి మంచివాడు. అందుకే భార్యపట్ల తన విధులను గుర్తించినవాడు. అందుకే పార్వతి కోరితే కాదన కూడదనుకున్నాడు!

అందుకే సాయంత్రం ప్రశాంతపు ఘడియలలో చిరుచీకటి కమ్ముకొన్న గదిలో కూర్చుని తన స్వహస్తాలతో యింట్లోకి పట్టుకువచ్చిన ఒక పార్సెలు మెల్లిగా విప్పడం మొదలుపెట్టాడు. కుర్చీలో ఒకమూలగా యిమిడిపోతూ కూర్చున్న పార్వతి యిది గమనించకపోలేదు. స్త్రీ సహజమైన కుతూహలం పెల్లుబుకకనూపోలేదు. అయినా తన పౌరుషం పోగొట్టుకోకముందే కృష్ణమూర్తి అసలు విషయం బయటపెట్టకపోతాడా అని వూరుకుంది. సగందాకా విప్పిన పాకెట్టు అలాగే వదలి నుదుటి మీద పడుతూన్న జుట్టు పైకి తోసుకుంటూ అడిగాడు కృష్ణమూర్తి "ఏం పార్వతీ, మా యింటి కొచ్చావు, నాకేం తెచ్చావు, మీ యింటి కొస్తాను. నాకేం యిస్తావు... పాపం అలా వూరుకున్నావేం?" కృష్ణమూర్తి చమత్కారం అర్థం కాకపోలేదు పార్వతికి. ఇన్నాళ్ళూ తను చూపిన స్వార్థాన్ని ఆ చిన్న వాక్యంలో యిమిడ్చేసి యీవాళ యిలా అంటాడా? "ఈ యింటికేం తీసుకువచ్చినా నాకేనా అయియుండాలి, నాని గాడికేనా అయియుండాలి, చూసిచూసి అంత దూరంనుంచి తెచ్చే వస్తువు నూకాలికి అయి వుండదుగా" తనలోతనుగా అంది పార్వతి. ఈలోపునే పాకెట్టు యిప్పడం చక్కటి రెండు గాజుబొమ్మలు బల్లమీద పెట్టడం జరిగిపోయింది. ఆ బొమ్మలు తెల్లటివి. ఒకటి కృష్ణుని విగ్రహం. రెండోది రాధ కాబోలు! ఏవైతేనేం చక్కగా వున్నాయి. కుతూహలం కళ్ళలో మెరుస్తూన్నా వాటికేసి చూడనట్టే వూరుకుంది పార్వతి.

కూర్చున్నచోటినుండి లేచివచ్చి, "ఏం పారూ యివి నీకోసం, కొత్తసంవత్సరపు బహుమతి. బాగు లేవా?" అప్యాయంగా వుట్టిపడుతూంటే అడిగాడు. సభ్యత అడ్డొచ్చి పార్వతి తక్షణం 'చాలా థాంక్సు కృష్ణా, ఎంతో బాగున్నాయి' అంటూ అతని చేయి నిమిరింది. వంగి నుదుటమీద ముద్దుపెట్టుకున్న కృష్ణమూర్తి తల అనుకోకుండానే పార్వతి బాహువుల్లో యిమిడింది.

ఆ క్షణంలో మరిచిపోయిందన్న మాటేగాని, మరుక్షణంలో జ్ఞాపకం వచ్చింది—గతించిందనుకున్న సంఘటన. జాతీయతమీద ప్రభుత్వం కల్గ

పడ్డటే పార్వతికళ్ళూ పడ్డనాటినుంచీ ప్రతిదానికీ యింట్లో చిన్న సంఘర్షణ తప్పడంలేదు. నాజూకు మరిగిన కృష్ణమూర్తికి ఖద్దరు అంటే కిట్టదు. ఫాషన్లను పట్టిపోయే పార్వతికి తెలుసు—ఖద్దరు కట్టెన్నా కట్టితే స్నేహితులమధ్య తన ఘనత జానెడైనా పెరుగుతుందని. ఇంట్లో గోడల బొమ్మలూ గుమ్మాల తెరలూ చూసి తన స్నేహితులు నవ్వుతారేమోనని కృష్ణమూర్తి భయం. అయినా ఏ క్షణాన్నో (ఆ క్షణంలో ఎలా బ్రతికితేనేం అన్న వేదాంత ధోరణి తలెత్తి వుంటుందేమో!) ఊఁ అని తనచేత అనిపించే పార్వతిమీద కోపం వచ్చీ చేసేదేంలేక వూరుకునేవాడు.

పెద్దకొట్లో మచ్చుకి అన్ని రాష్ట్రాల బట్టలూ పెట్టారు: ఆ పూసల రవికెలూ, లంబాడీల్లాంటి అద్దాల పావడలూ, కొనుక్కోమని ఎవరు నిర్బంధించారు కనుక! అయినా పార్వతి అలాంటివి కొని తీరాలంటుంది. అది నాగరికతా చిహ్నం అంటుంది పైగా. ఈ తిక్క చూస్తేనే కోపం వచ్చి యింటి అలంకరణ విషయాల్లో పార్వతి చీరల విషయంలో జోక్యం కలుగ చేసుకోనడం మానుకున్నాడు. ఆదెప్పుడైతే జరిగిందో ఆ రోజు నుంచీ యిల్లు ఏదో ఆర్టిఫిషియల్ అడవిలా తయారౌతుందని అతని ఉద్దేశ్యం.

కాని ఈ గొడవల్లోనే ఆ రోజు పార్వతి పెద్దకొట్టుకి [illegible]ంది: వెళ్ళీ వెళ్ళగానే ఆమెకళ్లు ఒరిస్సాలో [illegible]ాలయాలో వుపయోగించే దుప్పటిమీద పడ్డాయి. రకరకాల బొమ్మలు, కొట్టొచ్చే రంగులతో అద్దిఉన్న ఆ దుప్పటిని ఎలాగేనా కొనాలని. సిగరెట్టు కాల్చుకుంటూ యివతలగా నించున్న కృష్ణమూర్తిని అడిగింది గోముగా. చిరునవ్వు నవ్వుతూ, 'అమ్మాయి, ఆ దుప్పటి యింట్లోకివస్తే నేనుండను. యింటికొచ్చేవాళ్ళు కూడా దడుసుకుంటారు.' అనేసి వూరుకున్నాడు. ఏ మూడ్‌లో వుందో మాట్లాడకుండా వచ్చేసింది పార్వతి.

వచ్చేసిందన్న మాటేగాని ఆనాటినుండీ దాని మీదేవుంది దృష్టి ఎలాగేనా దాన్ని కొనాలని. సంవత్సరాదికి కృష్ణమూర్తిని ముద్దుగా అడిగింది ఒకనాడు: బహుమానంగా ఏం కావాలని అతనూ ముద్దుగా 'నువ్వు చాలవా' అంటాడని వూహించింది. కాని అలా జరగలేదు. తపీలున సమాధానంచెప్పాడు: ఆరోజు ఆ భయంకరమైనదుప్పటి చూశానే, ఆపక్క బీరువాలోనే రకరకాల సిగరెట్టు కేసులు వున్నాయి. అందులో ఏదో ఒకటి కొనిపెట్టు చాల్లే." యింకా చాల్లేట! పార్వతికి ఆ క్షణానుంచీ మళ్ళీ దుప్పటీమీద మనసుపోయింది.

కృష్ణమూర్తి ఊరికి వెళ్ళగా చూసి కసిగా ఆ యిప్పుడే అతనికి ప్రెజెంటుగా కొని తెచ్చింది. సంవత్సరాదినాడు కాని ఆ పొట్లం యిప్పదలచలేదు. దాన్లో ఏ ముందో చెప్పదలచనూలేదు. కొనుక్కొచ్చేనాడే ఏం తోచిందో ఏమో, నచ్చకపోతే యిచ్చేసి యింకోఏదైనా తీసుకుంటానని మరీ వచ్చింది. కృష్ణమూర్తి రాకముందు ఎన్నోసార్లు అనుకుంది: పోనీ దీన్ని ఇచ్చేసి కృష్ణకి సిగరెట్టు కేసే కొందమా అని. కాని పడలేదు. కృష్ణమూర్తి రానూ వచ్చాడు; సంవత్సరాదిరోజూ దగ్గిర పడుతూంది. పార్వతికి లోపల్లోపల భయం భయంగానే వున్నా పైకి గంభీరంగా మాత్రం తిరుగుతూంది. కృష్ణమూర్తి తను ప్రేమతో తెచ్చినది చూపినప్పుడేనా తనేం చెయ్యలేక పోయానే అనుకుంది. అందుకే చెప్పింది: నా బహుమతి సంవత్సరాది ఉదయాన్నే కాని చూపెట్టను అని. పోనీ ఏమిటో చెప్పు. నే అడిగిన సిగరెట్టు కేసేనా చిరునవ్వు నవ్వి వూరుకుంది పార్వతి. అదే అయి వుంటుందని, 'చూడు పారూ, ఆ రోజుదాకా ఎందుకూ యీవాళ యివ్వకూడదూ? నువెప్పుడిస్తే అప్పుడే నాకు పండుగ! అన్నాడు కృష్ణమూర్తి చాలా బెట్టుగా. అలా ఎలా అవుతుందబ్బాయి, పండుగ పండుగనాడే—అంటూ తప్పించుకొంది. ఇంకో రాత్రీ యింకో పగలూ కూడా జరిగిపోవడంతో పార్వతికి ఆలోచన లెక్కువయాయి. యీ దుప్పటి చూసి ఎంత చిన్న పుచ్చుకుంటాడో. పోనీ ఆ సిగరెట్టు కేసే తేవలిసుంది. అని యిప్పుడేం చేయాలి అనీ దారితోచని ఆలోచనలలో పడిపోయింది.

సంవత్సరాది రేపు అనగా జగ్గాయి దిగాడు. జగ్గాయి రాక చిన్న దుమారంలాంటిది. యింట్లో పెట్టినచోట ఏ వస్తువూ వుండదు. గాజు ప్లేట్లకీ గ్లాసులకీ ఆయుద్దాయం దగ్గిర పడుతుంది. ప్రతి దానికీ అంత హడావిడి.

కృష్ణమూర్తి ముద్దుగా పార్వతికి తెచ్చి యిచ్చిన గాజుబొమ్మలు ఆ వుదయాన్నే ఆయుద్దా

యిం చెల్లించుకున్నాయి. అరే, అంత బరువుంటాయనుకోలేదురా, అన్నాడు కృష్ణమూర్తితో. ఏం తుపాను రేపుతుందో నన్న అనుమానం వున్నా పోనీలేరా చెయ్యేవరికేనా జారుతుంది. ప్రమాదం అంటూ పార్వతి వస్తూంది. నువ్వే చెప్పు జగ్గాయి అన్నట్లు ఓ చిరునవ్వు విసిరి కాళ్లు కడుక్కుందుకు వెళ్ళాడు కృష్ణమూర్తి.

చెయ్యిజారి పోయిందే పారూ, పగలాయి మళ్ళీ కొందాంలే. అంటున్న జగ్గాయి చేతిలో బొమ్మముక్కలు చూసి పార్వతి కళ్లు వర్షించడం మొదలుపెట్టాయి. జగ్గాయి ఓదార్చాడు. నీకేం కావలిస్తే అది కొనిస్తానన్నాడు. గారాబంగా పెరిగిన చెల్లెలి మనస్సు కష్టపడిందే అని బాధ పడ్డాడు. పార్వతి ఏడుస్తూనే చెప్పింది: తనసలు ఆ ఒరిస్సాదుప్పటీ కొంటాడేమో అనుకుంది. కాని కృష్ణ యీ బొమ్మలు తెచ్చాడు. పోనీ అనుకుంటే, ఇంక మాటరాలేదు. జగ్గాయికి తెలిసింది: పార్వతికేం కావాలో. అంతేకావాలి పార్వతికికూడా.

భోజనాలు చేస్తూంటే పార్వతి లోపలికివచ్చి హడావిడిగా నూకాల్ని బజారుకిపంపింది. నూకాలు చేత ఒక పాకెట్టు కట్టుకువెళ్ళింది. చేత యింకో పేకెట్టుతో వచ్చింది. జరిగింది: ఇంద్రజాలం. మాంత్రికుడి మాయ.

ఉదయాన్నే స్నానంచేసి, జరీ తెల్లచీరతో చిరునవ్వులతో కృష్ణమూర్తిని లేపడానికి వచ్చింది పార్వతి. ఆప్యాయంగా కౌగిలిలోకి తీసుకుంటూ, ఏదీ నా బహుమతీ? అని అడిగాడు. ఇదిగో అంటూ అతని చేతిలోపెట్టింది సిగరెట్టుకేసు. యింకా గట్టిగా కౌగిలించుకున్నాడు కృష్ణమూర్తి.

జగ్గాయి హాల్లోంచి కేకవేస్తున్నాడు. రావే అక్కడేం వుందీ? పారూ! యిదిగో నీ బహుమానం అంటూను. యిద్దరూ యివతలికివస్తే పార్వతి ముఖం పద్మంలా వికసించింది. కృష్ణమూర్తికి మైకం వచ్చినంత పనైంది. అందాకా జగ్గాయికోసం అమర్చిన మంచంమీద అమాంతం ఒరిస్సా దుప్పటి పరిచివుంది...

అతనెవరో దీన్ని కొనుక్కువెళ్లారట, ఎంకే తనో నిన్ననే తిప్పియిచ్చారట. నయం. నా అదృష్టం కూడా బాగుంది అన్నాడు జగ్గాయి.

అప్పుడే హాల్లోకి వస్తూన్న నూకాలు అదేంటమ్మాయిగోరూ, అది మాదానిలాగే వుందే... అంటూ యింకా ఏదో అనబోతోంది. పార్వతి కళ్ళలో ఏంమాట్లాడినదో చటుక్కున వూరుకుంది. యిదంతా చూస్తూన్న కృష్ణమూర్తికి జరిగిన ఇం జాలం అర్థం అయినా, మహాజ్ఞానిలా, త వేత్తలా వూరుకున్నాడు; ఉత్సాహంగా చిన పిల్లలా తేలిగ్గా తేలిపోతూన్న పార్వతి అందమైన విగ్రహం చూస్తూ—ఫరవాలేదు, యీ భయం మైన ఒరిస్సా దుప్పటీని భరించవచ్చు — అ కున్నాడు.

కథానిక

# శకున ఫలితం

వసంతరావు కులకర్ణి

తెల్లవార్తూనే పిల్లిని జూస్తే యేంజరుగుతుందో మీకందరికీ బాగా తెలుసు. కాని నాకు గలిగిన శాస్తి మరెవ్వరికీ కలుగలేదనుకొంటాను. అది వేసవికాలము. రాత్రి అన్నము తిని అంగణములో ప్రక్కపరుచుకొని హాయిగా పడుకొన్నాను. పౌర్ణిమ, గ్రీష్మఋతువు ఆకాశము స్వచ్ఛముగా నున్నది. పూర్ణచంద్రుడాకాశమున ఉదయించినాడు. పండువెన్నెల తెల్లగా పిండిచల్లినమాదిరిగా నున్నది. ఆకాశమునకేసి చూస్తూ చుక్కల్ని లెక్కపెడ్తూ వుండగా నిద్రపట్టినదే తెలియదు.

తెల్లవార్తూనే శనివారము. మొదటితేదీ. ఒకేఫ్రూటాఫీసు కనుక తొందరగా వెళ్ళాలని మెల్లిగా కప్పుకొన్న పచ్చడము తీస్తూనే ఆకాశమున చందమామకు బదులుగా, కావు! కావుమని అరుస్తూ కాకులగబడ్డాయి. ఛా! అని మొగవ తిప్పుకొనేసరికి నల్లనిపిల్లి గ్రుడ్లుతెరచుకొని మ్యా: మంది. తస్సగొయ్యా!, యిటు తిరిగేసరికి ప యిల్లాడ్చే యెల్లి ఖారకట్టు పట్టుకొని అయా